www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 174 | ఆదివారం | 20, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## మన సంస్కృతికి, అభివృద్ధికి
# నీరు ప్రతీక

- తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి
- జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పాల్గొన్న నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించాం. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పరిశీలించాం.నీరు మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక. మూసీ నది ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి ఉంది. కేవలం కాలుష్యంతో ఢిల్లీ నగరం స్థంభించే పరిస్థితి ఉంటే.. మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? అందుకే హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళన చేయాలని నేను చెబుతున్నా.

మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలు. తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం.

ఈ తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరం. ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే, ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసు.

## తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు

- రెండు జపనీస్ సంస్థలతో టామ్ కామ్ ఒప్పందాలు



**టోక్యో:** తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్ తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది.

తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యా లయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది. రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్ కామ్ తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది.

ఈ రెండు జపనీస్ సంస్థలు రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, మరియు నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ మరియు నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి.

## భారత్‌కు జపాన్ బుల్లెట్ ట్రైన్ గిఫ్ట్

- ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్‌లో
- గంటకు ఏకంగా 320 కి.మీటర్ల వేగం
- 2026లో ప్రయాణికుల అందుబాటులోకి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**

మోదీ ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపడుతోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్ శరవేగంగా రూపు దిద్దుకుటోంది. ఒకవేళ ఆ ట్రాక్ పూర్తయితే దేశంలో ముంబై - అహ్మదాబాద్ రూట్ తొలి హైస్పీడ్ రైల్వే కారిడార్‌గా నిలవనుంది. అయితే, ఆ ట్రాక్‌పై ట్రైన్ గరిష్ట వేగం గంటకు 320 కి.మీగా ఉండనుంది.బుల్లెట్ ట్రైన్‌గా పిలిచే ఈ రైలు వ్యవస్థను భారత రైల్వే అనుబంధ సంస్థ నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్ ఎస్‌ఆర్‌సీ) అభివృద్ధి చేస్తోంది. ముంబై-అహ్మదాబాద్ మార్గంలో పనులు పూర్తయిన వెంటనే హై టెంపరేచర్, డ్రైవింగ్ పరిస్థితులపై సమాచారాన్ని సేకరించేందుకు బుల్లెట్ ట్రైన్లను ట్రయల్ రన్ చేయనున్నారు.

ఈ క్రమంలోనే ఇండియాతో జపాన్‌కు ఉన్న స్నేహ సంబంధాల నేపథ్యంలో, ఆ దేశం ఇండియాకు రెండు బుల్లెట్ ట్రైన్లను గిఫ్ట్‌గా ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. భారత్‌లో బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు బిగ్ బూస్ట్ ఇచ్చేలా మిత్ర దేశం జపాన్ ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా సమాచారం.

గంటకు ఏకంగా 320 కి.మీటర్ల వేగంతో దూసుకెళ్లే షింకన్ సెన్ జు5, జు3 సిరీస్ బుల్లెట్ ట్రైన్లు త్వరలోనే భారత్‌కు రాను న్నాయి. అయితే, ట్రైన్లనే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్‌పై ట్రయల్ రన్ చేయ నున్నట్లుగా తెలుస్తోంది. కానీ, అధికారికంగా బుల్లెట్ ట్రైన్లు 2026లో ప్రయాణికుల అందుబాటులోకి వస్తాయని ఎన్‌హెచ్‌ఎస్ ఆర్‌సీ ఇప్పటికే ప్రకటించింది.

## వక్ఫ్ సవరణ చట్టం
# అమలుపై స్టేకు సుప్రీం నో




- వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం
- హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా?

**ఢిల్లీ, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** తాజాగా భారత సర్కారు ఆమోదించిన వక్ఫ్ సవరణ చట్టం అమలుకు వ్యతిరేకంగా దాఖలైన 73 పిటిషన్లపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. తదుపరి విచారణను రేపటి మధ్యాహ్నానికి వాయిదా వేసింది. అయితే, పిటిషన్ దార్లు కోరినట్టు వక్ఫ్ సవరణ చట్టం అమలుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. విచారణలో భాగంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రతివాదులందరికీ సీజేఐ(చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా) నోటీసులు జారీ చేశారు. రేపు మ.2 గంటలకు మళ్లీ విచారణ చేపడతామని.. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పాలని సుప్రీం కేంద్రాన్ని ఆదేశించింది.వక్ఫ్ బిల్లు పిటిషన్ల విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. "సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయి. వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం. ఇది పలు మార్లు దుర్వినియోగమైంది. అయితే నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు కూడా ఉన్నాయి. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా?

పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా. ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమిలోనే ఉందని అంటున్నారు. చారిత్రక, పురావస్తు ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించడానికి వీలు లేదు' అని ధర్మాసనం తేల్చి చెప్పింది. "చాలా కాలంగా అక్కడ ఉన్న 'వక్ఫ్ బై యూజర్'లను మీరు ఎలా నమోదు చేస్తారు? వారి వద్ద ఏ పత్రాలు ఉంటాయి? అది ఏదో రద్దుకు దారితీస్తుంది. అవును, కొంత దుర్వినియోగం ఉంది. కానీ నిజమైనవి కూడా ఉన్నాయి. నేను ప్రివీ కౌన్సిల్ తీర్పులను పరిశీలించాను. 'వక్ఫ్ బై యూజర్' గుర్తించబడింది. మీరు దానిని రద్దు చేస్తే, అది సమస్య అవుతుంది" అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.పిటీషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించగా, కేంద్రప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జేపిసీ(జాయింట్ పార్లమెంటరీ కమిటీ) ద్వారా సంపూర్ణంగా అన్ని వర్గాలతో చర్చలు జరిపామని.. వక్ఫ్ అనేది కేవలం చారిటీకి సంబంధించినది మాత్రమేనని.. హిందూ ధార్మిక సంస్థలను కూడా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని తన వాదనలు కోర్టు ముందుంచారు.కాగా, కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టం అమలును నిలిపివేయాలని వేసిన పిటిషన్లపై కేంద్రం కేవియెట్ పిటిషన్ వేయడంతో, ఇరువైపులా వాదనలను చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది.






## తాళ్ళు, తరుగు పేరిట
# ఎటువంటి కోతలు పెట్టవద్దు

### ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** ప్రణాళికా బద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు.

వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.

ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు.

భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు.

మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై

మిగతా 2లో..

## వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

- మూసీతో మురిసే రైతులు ఎందరు?
- వచ్చే ఉద్యోగాలు ఎన్ని?
- గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని, కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. డిలిమిటేషన్ జరిగితే గ్రేటర్ హైదరాబాద్లోనే ఎక్కువ అసెంబ్లీ సీట్లు,ఎంపీ సీట్లు పెరుగుతాయి. కాంగ్రెస్, బిజెపి కంటే హైదరాబాదులో బిఆర్ఎస్ బలంగా ఉంది. అన్ని బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి 27 సభ కోసం బయలుదేరాలి. తిరిగి మనం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు.హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్నారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు.



## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల

**మోటకొండూరు /వార్తా వేధిక సూర్య:** గత 3 సంవత్సరాలుగాలో వోల్టేజ్ సమస్య తో ఇబ్బంది పడుతున్న మోటకొండూర్ పట్టణంలోని 1,2,3,4, వార్డు లలో ఉన్న ఈ సమస్యను భూమండ్ల శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తిసుకేల్లడంతో వెంటనే స్పందించి నూతన 100 కే వి ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించడం జరిగింది దానిని కాంగ్రెస్ శ్రేణులు ప్రారంభించారు. ఈ సమస్యను పరిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కాలని వాసులు ప్రత్యేక క్రృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా విద్యుత్ అధికారి మండల విద్యుత్ అధికారి లైన్ మెన్ సత్తయ్య అస్టిస్టేంట్ లైన్ మెన్ రమేష్ విద్యుత్ అధికారులందరికి క్రృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మోటకొండూరు పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ,బీరకాయల రాములు ,బాల్ద సిద్ధులు ,లోడ మల్లేష్, కట్కూరి రఘు, దామర మురళి ,బుగ్గ సత్తయ్య ,శివరాత్రి రాములు, మల్గ శ్రీశైలం ,యంపల్ల చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘు శేఖర్ రెడ్డి ,ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్ బాల్ద మధు ,గవ్వల సిద్ధులు, బాల్ద సిద్ధులు, గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ బుగ్గ శ్రీశైలం ,భువనగిరి వెంకటేష్ ,వంగపల్లి బాబు ,బోగారం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేత


**నారాయణపురం ఏప్రిల్ 19(వార్తా వేదిక సూర్య):**
నారాయణపురం మండల కేంద్రంలో అభయ పౌండేషన్, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సహకారంతో ఉచిత కుట్టు



మిషన్ శిక్షణ కేంద్రం గత మూడు నెలలుగా శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈరోజు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు మరియు సబ్సిడీ కింద కుట్టు మిషన్లు అభయ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకు బాలచందర్ శిక్షణ కేంద్రానికి సహకరించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తో కలిసి అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగు బాలకృష్ణ, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, చిలువేరు పాలా అంజయ్య, గునిగంటి రాజు,దూసరి వెంకటేష్ గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్, ఆంధ్రప్రభ విలేకర్ కొండా శ్రీకాంత్ గౌడ్, విలేఖరి సింగం కృష్ణ,యువజన కాంగ్రెస్ కార్యదర్శిలు ఉప్పల నాగరాజు, కొండా నవీన్ గౌడ్, శికిలామెట్ల శివప్రసాద్, బానోతు కిరణ్ నాయక్, ఈసం శివ, అభయ ఫౌండేషన్ సభ్యులు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు,ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీలోని సర్వే నెంబర్ 457 సబ్ రిజిస్టర్ కార్యాలయం పక్కన ఉన్న అక్రమ వెంచర్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ కు భూ యజమానులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూ యజమానులు మాట్లాడుతూ స్మైల్ వెంచర్ నిబంధనలకు విరుద్ధంగా



వెంచర్ నిర్మిస్తుండగా గత సంవత్సరం మున్సిపల్ కమీషనర్ కు జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేయగా ఆ వెంచర్ ను మున్సిపల్ అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టి పనులు నిలిపివేశారని.. గత కొద్దిరోజుల నుంచి వెంచర్ పనులు చురుకుగా నడుస్తున్నాయని ఆరోపించారు. ఈ వెంచర్ వల్ల గత సంవత్సరం వర్షపు నీరు చేరి చుట్టూ ఉన్న 10 ఎకరాల వ్యవసాయ భూమితో పాటు వ్యవసాయ బోరు బావులకు నష్టం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ వర్షం నీటి వల్లన చుట్టుపక్కన నివాస గృహాలు యజమానుల సైతం ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంచర్ యజమాని వర్షపు నీరు చెరువులోకి పోవడానికి తగిన ఏర్పాట్లు చేయనందున ఈ వెంచర్ వెంటనే నిలిపివేయాలని భూ యజమానులు కోరారు. ఈ కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన వారిలో భూ యజమానులు బయ్యని రాజు, పోచం సోమయ్య ,ఎస్ డి జలాల్ ,నిలిగొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల ప్రవేశ పరీక్షపై అవగాహన కల్పిస్తూ

## విద్యార్థులకు ప్రేరణనిచ్చిన దుర్గనగర్ ప్రాథమిక పాఠశాల

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష భవితపై తొలి దశలోనే సీటు పొందడం గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థిలోనూ ఉన్న ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం. 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల కోసం చిన్నారులకు ప్రాథమిక స్థాయిలోనే అవగాహన కల్పించడం ద్వారా వారు భవిష్యత్తులో ఉన్నత విద్యకు అడుగులు వేయగలుగుతారు. ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే కాదు, వారి విజ్ఞానం, ఆత్మవిశ్వాసానికి నాంది కూడా. ఈ విజయంలో భాగస్వాములైన ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రుల సహకారం ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. ఇది



తల్లీ%-%తండ్రులు మాట్లాడుతూ అన్న భాగానికి సరిపోయేలా ఓ మంచి నమూనా:
తల్లీ%-%తండ్రులు మాట్లాడుతూ గురుకుల ప్రవేశ పరీక్షలో తమ బిడ్డ సీటు పొందిన సందర్భంగా తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ, "మా పిల్లలు ఈ స్థాయికి రావడంలో పాఠశాల ఉపాధ్యాయుల శ్రమ ఎంతగానో సహాయపడింది. ముఖ్యంగా ప్రధాన ఉపాధ్యాయిని సుజాత మాకు ఎప్పటికీ గుర్తుండిపోతారు. చిన్నారులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించి, తగిన మార్గదర్శనం ఇచ్చారు. మా బిడ్డకు ఈ అవకాశాన్ని అందించినందుకు మేం చింతించి మాట్లాడే మాటలు లేవు. ఈ పాఠశాల అందించిన ప్రోత్సాహం వల్లే మా పిల్ల భవిష్యత్తు అద్భుతంగా మారుతుంది" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, వెంకట రాములు, పద్మ, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధే లక్ష్యం

### జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్ బి నగర్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య) :**
హయత్ నగర్ ప్రాంతంలోని టీ .నగర్ కాలనీ రోడ్డు నెం:-3లో సుమారు 11.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి శనివారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "ప్రజల సౌక ర్యాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను చేపడుతున్నామని టీ నగర్ కాలనీ సి.సి రోడ్డు పనులకు మూడుసార్లు టెండర్లు పూర్తయిన తర్వాత మళ్లీ క్యాన్సల్ కావడంతో, మళ్లీ దాన్ని ప్రత్యేకంగా జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి టెండర్ వేయించి పనులను చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా జరుగుతున్న సీ.సీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన లెవెల్స్ సమకూర్చి భవిష్యత్తులో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా పనులు పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు తెలియజేశారు. ఇంకా డివిజన్లో మరో 4 నుండి 5 నెలలులో టెండర్ అయ్యి మిగిలిన పెండింగ్ పనులుకు నూతనంగా చేపట్టబోయే సి.సి రోడ్డు,భూగర్భ డ్రైనేజీ మరియు కొన్ని పైలెట్ ప్రాజెక్టు కింద శాంక్షన్ అయినటువంటి పనులకు 4 నుండి 5 కోట్ల వరకు నిధులు ప్రత్యేకంగా మేయర్ ,కమిషనర్ మరయు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ స్వయంగా పరిశీలించి చేపట్టబోతున్న పనులను తొందర్లోనే శుభవార్త అందుకొని పనులను ప్రారంభించు కుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు ఎం.వి శ్రీనివాస రావు, భాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, నిరంజన్ రావు, యాదగిరి రెడ్డి బీజేపీ నాయకులు కడారి యాదగిరి, ప్రమోద్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, నవీన్ రావు, శ్యాంసుందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటరమణ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో ఆదర్శ కాలనీ

**- సేవా భారతి విద్యార్థుల పాలుపంచుకున్న హనుమాన్ చాలీసా పారాయణం**

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీ లోని అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శనివారం నాడు భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సేవా భారతీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పారాయణంలో కాలనీలోని మహిళలు, చిన్నారులు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం మంత్రోచ్చారణలతో మార్మోగింది. సమూహ పారాయణం రూపంలో భక్తి పరవశం నెలకొనగా, హనుమత్ శక్తి అందరినీ ఆనందంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా సేవా భారతి పరివేశాక్ స్వప్న మాట్లాడుతూ భక్తి భావనతో పాఠశాల విద్యార్థులు హనుమాన్ చాలీసా పారాయణం చేయడం పట్ల ఎంతో ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా మన సనాతన సంప్రదాయాల పట్ల పిల్లల్లో ఆచరణాత్మక అవగాహన పెరుగుతుంది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు



సేవా భారతి కట్టుబడి ఉంది" అన్నారు. అలాగే, దేవాలయ ప్రతినిధులు మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు ఆలయ పవిత్రతను మరింతగా పెంచుతాయి. యువతలో భక్తి మార్గాన్ని ప్రోత్సహించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సేవా భారతి విద్యార్థుల నిష్ఠాభక్తులకు మేము అభినందనలు తెలియజేస్తున్నాము" అని పేర్కొన్నారు. కార్యక్రమ ముగింపు అనంతరం పాల్గొన్న అందరికి ప్రసాద వితరణ జరిగింది. ఈ అభినవ కార్యక్రమాన్ని కాలనీ వాసులు ప్రశంసించారు.



### పిట్టల బస్తి కాలనీలో

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటన

**ఎల్.బి.నగర్,ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పార్థివాడా పిట్టలబస్తి కాలనీలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జననేత దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం పర్యటించారు. బస్తివాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి తెలియజేస్తూ. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యల కారణంగా చిన్నపాటి వర్షానికి డ్రైనేజీ పొంగిపొర్లుతున్నాయి అని .అలాగే రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.వెంటనే స్పందించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క కాలనీ డ్రైనేజీ విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. పక్కన ఫ్లై ఓవర్ నుంచి తీసుకొనిపోయి పక్కన ఉన్న కృష్ణ నగర్ కాలనీలో ఉన్న డ్రైన్స్ దగ్గర కలపడం జరుగుతుంది అని తెలిపారు.

అనంతరం రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవి కుమార్, పార్థివాడ కాలనీ అధ్యక్షులు శక్తి కిషోర్, బబ్లూ, అజయ్, రాజ్ కిరణ్, మహేష్, లోకేష్, ఊర్వశి నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 25వ వివాహ వార్షికోత్సవ వేడుక

**వరగంటి రజిని కుమార్ స్వర్ణలత దాంపత్య జీవితానికి 25 వసంతాలు**

**కన్నుల పండుగగా జరిగిన వేడుక శుభాకాంక్షల వెల్లువ**

**మొయినాబాద్, మార్చి 19 (వార్త వేదిక సూర్య):**
మొయినాబాద్ మున్సిపాలిటీ అజీజ్ నగర్ పరిధిలో గల కంట్రీ సైడ్ రిసార్ట్‌లో శనివారం పెళ్లిరోజు సందర్భంగా దంపతులు, వరగంటి రజిని కుమార్, స్వర్ణలత ,తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీధర్ రెడ్డి, శైలజ, అమర్నాథ్ రెడ్డి, గౌరీ, నర్సింగ్ రావు, స్రవంతి శేఖర్ రెడ్డి వాణి, పాల్గొని దంపతులను ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలిపారు ఈ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, మరియు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత శోభాయమానం చేశారు. వేడుకలో కేక్ కట్ చేసి ఒకరికొకరు



తినిపించుకోగా, అతిథులు శాలువా, బొక్కెలు అందజేసి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి, దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా ఉండాలని ఆనందంగా, జీవించాలని ఆకాంక్షించారు.

## తలసేమియా బాధితుల కోసం రక్తదానం

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేయడం గొప్పవిషయమని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బిజెపిఎంసి కమిటీ సభ్యులు నరేందర్ బాబు, విజయ్ పద్మనాభన్‌లు అన్నారు. తలసేమియా బాధితుల కోసం రక్తధాన శిబిరాన్ని బండ్లగూడ జాగీర్ లో గల ఎస్ఎంఆర్ వినయ్ అపార్ట్‌మెంట్స్ లో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బిజెపిఎంసి, ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్



సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ రక్తదానానికి కృషి చేసిన నరేందర్ బాబు, విజయ్ పద్మనాభన్ లను తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ వారు మెమొంటో, సర్టిఫికెట్లను అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలసేమియా బాధితుల కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా రక్తదానం చేయాలన్నారు.

ఇలాంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని సాటివారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ రక్త దాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్, లత సురేష్ గౌడ్, ఎస్ఎంఆర్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఏసీఎఫ్ సభ్యులు వినయ్ రెడ్డి, నదీమ్, సుధాకర్, నరేందర్ బాబు, విజయ్ పద్మనాభన్, రాధాకృష్ణ, శ్రీకాంత్ సలినోలు, ప్రసాద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రదీప్, దీనదయాళ్, భాస్కర్ రావు, శశి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యకు పరిష్కారం చూపాలి

**- మాజీ కౌన్సిలర్ ఉషారాణి**



**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** మెదక్ జిల్లాలోని సింగపూర్ చెన్నై హైవే పెద్దాపూర్ వద్ద నగరానికి వచ్చే నీటి ప్రాజెక్ట్ డ్యాం పగిలిపోవడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం ఆగిందని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఈ మేరకు శనివారం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. గత నెల రోజుల నుండి ఐదు రోజులకు ఒకసారి కూడా నార్సింగి గ్రామానికి నీటి సరఫరా సరిగా జరగడం లేదన్నారు. నార్సింగి గ్రామానికి వచ్చే వాటర్ మొత్తం అల్కాపూర్ కు ట్యాంకర్ల ద్వారా వాటర్ సప్లై చేస్తున్నారన్నారు. జనాలు నీరు లేక అల్లాడిపోతున్నారని, ఐదు రోజులకో సారి కూడా నీళ్లు సరిగా రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఈ విషయంపై జలమండలి అధికారులు వెంటనే స్పందించాలన్నారు.

రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా జరగాలన్నారు. నార్సింగి గ్రామానికి నీటి సరఫరా సరిగా లేకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం నీటి సరఫరా సక్రమంగా జరగాలి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు.

## తాళ్ళు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.

నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**పెద్ద శంకరంపేట్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** పెద్దశంకరంపేట్ మండలంలోని రామోజీపల్లి గ్రామంలో వడ్ల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధరను అందించి పంటలను కొనుగోలు చేస్తామని దొడ్డు రకం వడ్లకి ప్రభుత్వ మద్దతు ధర.2320/-రూపాయలతో కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు రైతుల గురించి గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకున్నా పాపన పోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ దానం పల్లి నారా గౌడ్ దాచ సంఘమేశ్వర్ ఆర్ ఎన్ సంతోష్ పెరుమాళ్ గౌడ్ భాను గౌడ్ మండల యూత్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చందర్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**పెద్దశంకరంపేట్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** శంకరంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు ప్రతి గ్రామం నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం



శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ యాదుల్ల, లింగయ్య సార్, భూత్కూరి సుభాష్, వెంకట్ రెడ్డి,,తాజా మాజీ సర్పంచులు, శంకర్ గౌడ్, నర్సింలు, విట్టల్ గౌడ్, రవీందర్, అశోక్, సుభాష్ నాయక్, గోపాల్ నాయక్, ప్రకాష్, రాములు నాయక్, తాజా మాజీ ఎంపీటీసీలు దత్తు, యాకూబ్, గణేష్, సొసైటీ డైరెక్టర్లు విజయ్, టెంకటి అశోక్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాఘవులు, నీలకంటి విట్టల్, దుర్గేష్, యాదగిరి, ఆగమయ్య, తాజా మాజీ వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** బంజారాహిల్స్ తెలంగాణ భవన్ లోని శనివారం మాజీ మంత్రి కెటిఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఈ నెల 27 వ తేదీన వరంగల్ జరిగే బిఆర్ఎస్ పార్టీ రజోతోత్సవ సభ పై సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఈ యొక్క భారీబహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు ఉద్యమ కారులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించి భారీ ర్యాలీతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ భారీబాహిరంగా సభ తర్వాత కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ శ్రీకాంత్, డాక్టర్ హేమ సామల, లింగాని లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్, రాసురి సునీత, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, డివిజన్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు

## భారతీయ సంస్కృతికి చారిత్రక గుర్తింపు దక్కటం హర్షనీయం

**తొర్రూరు, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** భారతీయ సంస్కృతి వారసత్వానికి చారిత్రక గుర్తింపు లభించిందని శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీత తో పాటు భరత ముని రచించిన నాట్య శాస్త్రానికి యునెస్కో నుండి వరల్డ్ లో చోటు లభించడం అభినందనీయమని తెలంగాణ సామాజిక రచయుతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి రెడ్డి జిల్లా అధ్యక్షులు వికాస తరిమి తొరురు పిఆర్ఓ ఇమ్మడి రాంబాబు లు అన్నారు భారతీయ జ్ఞాన సంపద కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గర్వించగ్గ విషయం మన దేశం ప్రపంచ దృక్పథానికి మన జీవన విధానానికి పునాదులు అని ఇప్పటివరకు 14 శాసనాలు కూడ దక్కించుకున్నాయని వారు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వ పడే విషయమని గీత నాట్య శాస్త్రాలు చేర్చడం మన జ్ఞాన సమాధాన సంస్కృతికి లభించిన ఘనతగా గుర్తింపని శతాబ్దాలు నాగరికత ప్రజల్లో చైతన్యానికి పెంపొందించాలని ప్రపంచానికి స్ఫూర్తి అని యుద్ధ రంగంలో సోదరులు గురువులు అందరిని చూసి ప్రభుత్వాలు వీటిని బ్రతికి పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ భవద్గీతలో ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయని మనుషులు ప్రవర్తించవలసిన తీరువిధానం రెండింటిని కృష్ణుని బోధించాడని ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయం అని వారు అన్నారు

# రాజేంద్రనగర్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి బీజేపీ కృషి

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజు భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**గండిపేట్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ప్రజలు మంచినీటి సమస్యలు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజు భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ రాజేంద్రనగర్ డివిజన్లో పూర్తిగా వేసవి కాలం రాక ముందే మంచినీటి కోసం ప్రజలు లో ప్రెషర్ కారణంగా మంచినీరు లేక రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లోని ప్రజలు నానా ఇబ్బందికి ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యను వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాజేంద్రనగర్ నియోజక వర్గం సర్కిల్ వాటర్ ఆఫీస్ ముందు అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇన్చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేతకాని ప్రభుత్వం అసమర్ధ ప్రభుత్వం పాపపు కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తే నిజంగా చాలా బాధాకరమైన విషయమని, కనీసం ప్రజలకు త్రాగడానికి మంచినీరు లేక అనేక ప్రాంతాలలో ప్రజల సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సంబంధించిన అత్తాపూర్ ప్రాంతం మైలార్ దేవ్ పల్లి, రాజేంద్రనగర్, బండ్లగూడ మున్సిపాలిటీ, నార్సింగ్ మున్సిపాలిటీ అనేక ప్రాంతంలో మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని, కూలి నాలి చేసుకునే ప్రజలకు సరైన సమయంలో నీరు వదలక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, చిన్న చిన్న మరమత్తు పనులు కూడా చేయలేని పరిస్థితిలో జలమండలి అధికారులు ఉన్నారని నిధులు లేవని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. రాజేంద్రనగర్ లో భూములు అమ్మి ఆదాయం తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నియోజకవర్గం ప్రజలకు సరైన నీరు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏం చేస్తున్నారని, సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తూ కనీసం ప్రజలకు సరైన త్రాగునీరు అందించని ఈ ఎమ్మెల్యే మనకెందుకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించక పోతే బీజేపీ మరింత ఉధృతంగా ఉద్యమం ముందుకు తీసుకెళ్తుందని బీజేపీ పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, టీ.అంజన్ కుమార్, కొమురయ్య, కార్పొరేటర్ మొంద్ర సంగీత, కోరని సదానంద్, భీమార్జున్ రెడ్డి, మహాలింగం గౌడ్, బొక్కబాల్ రెడ్డి, ఎస్.విజయ్ కుమార్, కాడెం సుధాకర్, జోగిరవి, రాచూరి రాజశేఖర్, సోల్కర్ రెడ్డి, ఎన్.జగన్, డి.లక్ష్మీనారాయణ, అడికె రాజు, సత్యనారాయణ, జీ.బాబురావు, అడికె జనార్ధన్, సులిగె వెంకటేష్, కిరణ్ చారి, నాగేష్ యాదవ్, హరి కిషన్ జి, రవి కాంత్ రెడ్డి, ఎస్.విటల్, బండారి బాలకృష్ణ, బుచ్చిరెడ్డి, బిక్షపతి యాదవ్, సందీప్ ముదిరాజ్, వల్లూరి శ్రీనివాస్, కోరని క్రాంతి, వినయ్ రెడ్డి, రాహుల్ రెడ్డి, రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, పాండు యాదవ్, బొమ్మరాజు నరసింహ, మధుసూదన్ రెడ్డి, నర్సిరెడ్డి, రాకేష్ గౌడ్, పద్మావతి, ఉమా అల్లాల,అనురాధ ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాటలు అభ్యంతరకరం

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్ గౌడ్, రాజేంద్రనగర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ దుడ్డు ఆకాష్‌లు**

**గండిపేట్, ( వార్త వేదిక సూర్య) :**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని, వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్ గౌడ్, రాజేంద్రనగర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ దుడ్డు ఆకాష్ లు అన్నారు. ఇటీవల ఓ పార్టీ కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పుగా ఉన్నాయని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సైబరాబాద్ డీసీపీ వినీత్ ను కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బిల్డర్లు, ఇండస్ట్రియలిస్టులు ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నిస్తున్నారని, అవసరమైతే ఎమ్మెల్యేలను కొనాలని అన్నారు. ఆ వ్యాఖ్యల నిజానిజాలు, వీడియో, ఆడియో ఆధారాలతో పాటు




సందర్భాన్ని పరిశీలించి బిల్డర్లు, ఇండస్ట్రియలిస్టులు, రాజకీయ నాయకుల ప్రమేయంతో ఏమైనా కుట్ర ఉందా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ఏమైనా చట్ట విరుద్ధమైన కుట్ర, దురుద్దేశం ఉందని తేలితే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇది ప్రజల నమ్మకాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని ప్రభావితం చేసే అంశమన్నారు. అందువల్ల త్వరితంగా, పారదర్శకంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హిందూజ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సౌందర్య రాజన్, కప్పర దుర్గేష్, మందుల సైదులు, శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి, కిషోర్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు గణేష్, శివ కుమార్ లు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ మణికొండ

**మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలకంగా పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఆ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. శనివారం పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణను సెక్రటేరియట్ కాలనీ వీధులలో పర్యటించి తెలుసుకున్నారు. అందులో భాగంగా జలమండలి మంచి నీటి సరఫరా కేంద్రం నుండి రాకపోకలకు ఉపయోగించే ట్రక్ డ్రైవర్లు నిర్లక్ష ధోరణితో వాహనాలను ఇష్టానుసారం అతి వేగంగా నడుపుతున్నారని ఆ సమయంలో దుర్ఘటనలు జరిగే ఆస్కారం ఎంతైనా ఉందని స్థానికులు తెలిపారు. మంచినీటి సరఫరా కేంద్రం ప్రక్కనే ఉస్మాన్ సాగర్ నుండి మీరాలం ట్యాంక్ కు నీటి సరఫరా చేసే కాండీడ్ లైన్ నుండి నేరుగా ఒక ఇంచ్ పైప్ లైన్ ద్వారా 24 గంటలు నీరు పారుతున్నా పట్టించుకొనే నాధుడే





లేడని తెలిపారు. జలమండలి లైన్ మెన్‌ల హస్త లాఘవంతో వారి ఇష్టానుసారం వేళా పాలా లేకుండా నీటి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. వీధిదీపాలు పగలు వెలుగుతూ రాత్రి పూట అవసరం ఉన్న చోట్ల అసలు వెలుగడం లేదనీ, విద్యుత్ శక్తి సరఫరా అవకతవకల కారణంగా విలువైన పరికరాలు దెబ్బ తింటున్నారని, వీధి మొత్తంగా అనవసర వైర్లు ఉండి ప్రమాదాలకు తావివ్వొచ్చని పేర్కొన్నారు. రాత్రి కాగానే ఆకతాయి పిల్లలు ద్విచక్ర వాహనాలతో పాటు అల్లర్లు చేస్తున్నట్లు వెల్లడించారు. పోలీసు పెట్రోలింగ్ పెంచాలని కోరారు. వీధి శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా సఫాయి కర్మచారుల సేవలను ప్రతి రోజూ ఉడవనివ్వకుండా అధికారులు వేధిస్తున్నారని పర్యవసానంగా చెత్త చెదారంలతో వీధి మొత్తం అపరిశుభ్రంగా ఉంటుందని వాపోయారు. పుప్పాలగూడ పైప్ లైన్ రోడ్డు వీధి చివర బార్, వైన్స్, హోటల్ కారణముగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా అ ధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు, బిట్లుగు రాజు, ఉపేందర్నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్ చారి, చెరుకూరి బాలాజీ, కోడిచెర్ల దేవేందర్, యాలాల కిరణ్, తిరుపతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా ట్రక్ డ్రైవర్ల నిర్లక్ష్య డ్రైవింగ్‌పై చర్యలు తీసుకోవాలి : ముత్తంగి లక్ష్మయ్య

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీలో మంచినీటి సరఫరాలో డ్రైవర్లు ఇష్టానుసారంగా వెళ్తుండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య అన్నారు. ఈ మేరకు జలమండలి మేనేజర్ రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలమండలి మంచినీటి సరఫరా కేంద్రం ద్వారా కొంత మేర ప్రజలు ఉపశమనం పొందినా ఇక్కడి నుండి నీటిని తీసుకొని వెళ్లే సమయంలో తిరిగి వచ్చే సమయంలో సంబంధిత ట్రక్ డ్రైవర్లు నిర్లక్ష ధోరణితో వాహనాలను ఇష్టానుసారంగా అతి వేగంగా నడుపుతున్నారని అన్నారు.

ఆ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందే లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు, బిట్లుగు రాజు, సంఘం శ్రీకాంత్, సుమనళిని, భాను చందర్, జై రామ్, కోడిచెర్ల దేవేందర్, యాలాల కిరణ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు...



# ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణకు విద్యా సంఘాల నుండి ఘన వీడ్కోలు

- విద్యారంగ సేవలకు నిదర్శనం శేగుంట బాలకృష్ణ
- విద్యారంగంలో వెలుగైన దీపం
- ఆచార్యుని జీవితం - అనేకమందికి మార్గదర్శకం
- శిష్యుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గురువు
- తనంతట తాను ఒక విద్యా స్థంభం
- విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రధాన ఉపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు
- జ్ఞానం వెలిగించిన ఉపాధ్యాయునికి వెలకట్టలేని వీడ్కోలు

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేగుంట బాలకృష్ణ పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా దత్తు జైపాల్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌కి చెందిన మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేగుంట బాలకృష్ణ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆయన స్వయంగా అధ్యక్షతన జరిగింది. సరస్వతి దేవి పూజ మరియు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన ఈ వేడుకలో, అదే పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ కలిసి శాలువాతో ప్రధాన ఉపాధ్యాయులు శేగుంట బాల కృష్ణ కు సహధర్మచారిణి భాగ్యవతి ని సత్కరించారు. అనంతరం సన్మాన పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, ప్రధాన కార్యదర్శి సదానందం , జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు గోపాల్ మండల ఉపాధ్యాయ సంఘం టీ ఆర్ టీ ఓ సుదర్శన్, బాలకృష్ణ ప్రతినిధులు ఆయన సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సన్మానించారు. స్థానిక నాయకులు, అలాగే నవ యువ యూత్ క్లబ్ తరపున కూడా ఘనంగా సన్మానం చేశారు.విద్యార్థులు ఉపన్యాసాల్లో తన్యాకుమారి, సంధ్యా, హర్షవర్ధన్ గురువు సేవలను స్మరించుకుంటూ, విద్యా రంగంలోగురువు చూపిన మార్గంను ప్రస్తావించారు. విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అతిథులు పాటల రూపంలో ఆయన సేవలను వర్ణించారు. రాష్ట్ర ఉపాధ్యాయ



సంఘం, జిల్లా ఉపాధ్యాయ సంఘం, మండల ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ విద్యా రంగానికి చేసిన సేవలు అమూల్యమైనవి. ఒక ఉపాధ్యాయుడిగా మాత్రమే కాదు, మంచి నాయకుడిగా, స్ఫూర్తిదాయక వ్యక్తిగా ఆయన్ను గుర్తుంచుకుంటాం," అని తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన బాలకృష్ణ పాత్రను మాటలలో వివరించడం సాధ్యం కాదు. పాఠశాలలో క్రమశిక్షణ, పాఠ్యేతర కార్యక్రమాల ప్రోత్సాహం, విలువాధారిత విద్యకు ఆయన చొరవ పాత్ర వహించారు," అని కొనియాడారు. అలాగే, ఆయన సేవలు యువ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తాయని, ఈ ఉపాధ్యాయ సమాజం ఆయనతో మరిచిపోలేని అనుబంధం కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేగుంట బాలకృష్ణ భావోద్వేగంతో మాట్లాడుతూ, "ఈ పాఠశాల నాకు కేవలం పని స్థలం కాదు – నా జీవితంలో భాగం. ఎన్నో మధురానుభూతులు, ఎన్నో తీపి జ్ఞాపకాలు ఈ స్థలానికి కట్టుబడి ఉన్నాయి," అన్నారు. ఆయన ముందుకొచ్చిన ప్రతి విద్యార్థి విజయానికి తన వంతు సహకారం అందించగలిగినందుకు గర్వంగా ఉందన్నారు. "విద్యార్థులలో మంచి ఆచరణలు, విలువలు నాటడానికి యత్నించాను. వారు నన్ను



'గురువు'గా గుర్తించడమే నాకు పెద్ద బహుమతి," అని చెప్పారు. సహాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, "ఈ రోజులు తిరిగి రావు. కానీ ఈ జ్ఞాపకాలతోనే నేను మిగిలిన జీవితాన్ని ఆనందంగా గడుపుతాను," అని అన్నారు.

అనంతరం, పాఠశాలలో తనయంగా భావించిన సహచరులు, విద్యార్థులకు ఆశీర్వచనాలు అందిస్తూ, "మీరు జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, మాతృ విద్యాలయాన్ని గుర్తుంచుకోండి. ఆ మట్టి మీ క్యారెక్టర్ ను నిర్మించింది," అంటూ ముగించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, సుదర్శన్ గౌడ్, దత్తు, జైపాల్, కృష్ణా, కుమార్ యాదవ్, బాలాజీ, వెంకటేష్ వంటి స్థానిక పెద్దలు పాల్గొన్నారు. అలాగే క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, లావణ్య, సుజాత, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- మాజీ ఎమ్మెల్యే పైళ్ల**

**వలిగొండ ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తి లో నిర్వహించే పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు భారీగా జన సమీకరణ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామం నుండి దండుగా కదలి రావాలని కోరారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను పండుగలా జరుపుకోవాలని, ఏడాది పాటు సంబరాలు నిర్వహించాలనిఅన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వాడలో గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను



నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలంతా ఆ పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి,మత్స్యగిరి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు, మాజీ ఎంపిటిసి పలుసం రమేష్, మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి, పిఏసిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జానీ ఆఫ్రోజ్, యూత్ అధ్యక్షులు పలుసం రాజు, బిసి సెల్ మండల అధ్యక్షులు అయిటి పాముల ప్రభాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవల్లి శాంతి కుమార్, నాయకులు కెసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఆకుల వెంకన్న,ఆవుల నర్సింహా, మద్దెల సందీప్, కోడితాల నాగరాజు, మర్రి వెంకటేశం,కల్కూరి రాములు,ఢిల్లీ మల్లారెడ్డి,సోమనబోయిన సతీష్, రమేష్,చెవ్వ వెంకటేశం,పోలెపాక సత్యనారాయణ,కాసుల పెద్దులు, పిట్టల విజయలక్ష్మి,మొగిలిపాక రమేష్, నల్లబోలు నర్సింహా, యాదగిరి, చెవ్వ వెంకటేశం, భీమన బోయిన బిక్షపతి, మల్లారెడ్డి, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమబెంగాల్‌లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి

**- విశ్వహిందూ పరిషత్**

**భువనగిరి,ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** ఈరోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సదర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో మతహింసవాదులు హిందూ వ్యతిరేకులు అక్కడున్నటువంటి హిందువులపైన దాడులు చేస్తూ వారి యొక్క ఆస్తుల పైన దాడులు అరాచకాలపై పశ్చిమ బెంగాల్ హిందువులకు మద్దతుగా యావత్తు భారతదేశం వారికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు బెంగాల్ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకొని రాష్ట్రపతి పాలన విధించాలని కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో హిందూ వ్యతిరేకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి ఏక్కడికక్కడ



హిందువులందరూ ఏకమై సంఘటిత శక్తిగా ఉండాలని పిలుపునిచ్చారు... స్వార్థపరు లైన ఓటు బ్యాంకు కోసం కుహనా రాజకీయ నాయకులారా.. బెంగాల్లో జరుగుతున్న మారణకండ మీ అందరికీ కనిపించడం లేదా హిందువులందరూ మరణానికి వారి ఆస్తులను కోల్పోతుంటే మీ కళ్ళకు కనబడడంలేదు మీకు హిందువుల ఓట్లు కావాలి కానీ హిందువుల మనోభావాలు మానప్రాణాలు మీకు అవసరం లేదా హిందువులందరూ ఏకమైతున్నారు... ఈ స్వార్థ రాజకీయ నాయకులను బొందపెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని ధర్మ రక్షణ దేశ రక్షణలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ముందుండి హిందూ వ్యతిరేకులను తరిమికొడతామని హెచ్చరించారు...

ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు విశ్వహిందూ పరిషత్ భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ సత్సంగ్ ప్రముఖ్ వల్లబోజు సతీష్ జూలకంటి రమణ మండల కార్యదర్శి రెడ్డి పోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న ఆలేరులో పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**రాష్ట్ర ప్రభుత్వం మదర్ డైరీకి 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేన ఇచ్చి ఆదుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

**మోటకొండూరు,ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం రోజున మోటకొండూర్ మండల కేంద్రంలో విజయ డైరీ పాల కేంద్రం వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక బిల్లు పెండింగ్ లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించొద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీ ని ఆదుకోవాలని కోరారు. సబ్సిడీపై దాణ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, వడ్డెబోయిన శ్రీరాములు, భూమండ్ల శ్రీకాంత్, గంజి నర్సిరెడ్డి, సీస సత్యనారాయణ, నకీర్తి ఉప్పలయ్య, వడ్డెబోయిన వెంకటేష్, ఎత్తరు యాదయ్య, భూమండ్ల వీరదాసు, మల్ల గణేష్, చామల బాల్ రెడ్డి, సిరిగాయక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంకుడుపాములలో ముందస్తు బడిబాట కార్యక్రమం

**రామన్నపేట :ఏప్రిల్ 19(వార్తా వేదిక సూర్య):**
రామన్నపేటమండల పరిధిలో శనివారంకుంకుడుపాముల గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా "మన ఊరు వెలగాలంటే.. ఊళ్ళో బడిని వెలిగించాలి" "మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించాలి" "ఊళ్ళోని ప్రభుత్వ బడిని కాపాడుకుంటేనే - మన ఊరు బాగుపడుతుంది"' అని రామన్నపేట మండల విద్యాధికారిణి గవ్వ జ్యోతి అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద " మన ఊరు- మన బడి - మన బాధ్యత" అనే కరపత్రం ఆవిష్కరించి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి గ్రామంలోని మార్కెట్ యార్డు వద్ద, ఉపాధి హామీ కూలీలు పని చేసే చోటుకు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి వెళ్ళి చైతన్యం చేసేలా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయుల గురించి, ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే ఆవశ్యకతను గుర్తు చేస్తూ ఊర్లోని పిల్లలందరూ ఊరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అందరూ సహకరించాలని, ఊరు బడిని




కాపాడుకునేలా ప్రయత్నం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, ఉమారాణి, గ్రామ అఖిల పక్ష నాయకులు బొక్క యాదిరెడ్డి, రాములు, శ్రవణ్ కుమార్ రెడ్డి, కిశోర్, అంగన్వాడి టీచర్ విజయ, ఆశ వర్కర్ వసంత, మరియు, గ్రామ ప్రజలు యువతీ యువకులు పాల్గొన్నారు.

# కొరటికల్ గ్రామంలో బడిబాటపై గ్రామ సభ



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్ గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దడిపల్లి వెంకన్న తో పాటు ఉపాధ్యాయులు గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ పనిలో కాకుండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు.

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు దుస్తువులు అందజేయడంతో పాటు ఉత్తమ విద్యను అందిస్తుంది అన్నారు. ఉత్తమ విద్యతో పాటు కంప్యూటర్ విద్యా, అమ్మాయిల ఆత్మ రక్షణ కోసం కరాటే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు యువకులు మేధావులు గ్రామ ప్రజలు పాఠశాల అబివృద్ధి కోసం సహాయ సహకారాలు అందజేస్తూ సహకరించాలని కోరారు. గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచులు కోల సత్తయ్య, పెండెం పురుషోత్తం పెండెం లక్ష్మీనారాయణ,జోగు దేవయ్య, మాజీ ఎంపీటీసీలు కట్టెకోల హనుమంతు గౌడ్, కందటి అనంతరెడ్డి, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం నాయకులు గాడిపల్లి ఉదయ్ కుమార్, వెలిమేనేటి మహేష్,కోల సోమేష్,లగ్గల నరహరి,జంపాల బుచ్చయ్య,గ్రామ పెద్దలు నరుకుడుబిందేల సైదులు, రాగటి యాదగిరి శ్రీరాముల భవనా ఋషి,పోలిశెట్టి నర్సయ్య, మహేశ్వరం మధుసూదన్, చామకూర నారాయణ, లింగయ్య, చంచు శ్రీనివాస్, చుంచు ఆంజనేయులు,చిన్నం లక్ష్మయ్య, కట్టేకోల సత్తయ్య, ఉపాధ్యాయులు చిన్నం స్వామి,రవి కుమార్,వర ప్రసాద్,శ్రీనివాసా చారి,అనురాధ,వెంకటేష్, వీణా గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీని తిట్టిన వారిని అరెస్టు చేయాలి

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్తావేదిక సూర్య):** భారతీయ జనతా యువ మోర్చ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమీషా, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి లపై తీవ్రంగా అవమానకరమైన అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ మరియు అంజన్ కుమార్ యాదవ్ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అనంతరం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న మోడీ, అమిత్ షా లను దొంగలు కేడీలు అనడం భారత ప్రధానమంత్రి పరువును దెబ్బతీసేలా ఉన్నాయని, ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయని,



ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రయత్నమని వెంటనే అరెస్ట్ చెయ్యాలి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఇష్టం వచ్చినట్టుగా వివరిస్తూ భారత రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా వివరిస్తున్నారు. వాళ్ళ పార్టీ అధినేతలు అయినటువంటి వారిపై కేసులు పెడితే న్యాయం కోసం కొట్లాడాన్ని న్యాయపరంగా కొట్లాడండి కానీ నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు మేము ప్రతి దాడులకు దిగామనుకో మీరు తోక ముడుచుకొని పోవాలని, స్వతంత్రం వచ్చినప్పుడు బిజెపి పార్టీ ఉందా లేనప్పుడు ఉద్యమంలో పాల్గొంటుంది ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం మంచిది కాదని, ఆలోచించి మాట్లాడండి లేదంటే ఖబర్దార్ దాడికి ప్రతి దాడులు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి రత్నపురం బలరాం, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్, నీలం రమేష్, కోళ్ల బిక్షపతి, మేడి కొటేష్, బట్టు క్రాంతి, కనుకుంట్ల రమేష్, కొలిచిలిమా మల్లికార్జున్, రాళ్లబండి కృష్ణ చారి, కట్కమోజు ఉషాకిరణ్, దాసరి స్వామి, పెంటపోయిన నాగరాజు, తాడూరు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.






## పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

**బొమ్మలరామారం,ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):**
ఈనెల 24న ఆలేరులోని వైయస్సార్ గార్డెన్లో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీసభ్యులు ర్యాకల శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని మర్యాల గ్రామంలో పాల రైతులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది మంది కుటుంబాలు వ్యవసాయం తర్వాత రెండవ ప్రధాన జీవనోపాధి గా పాల ఉత్పత్తి పై ఆధారపడి ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పాల రైతులకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని అన్నారు. రైతులకు ఇవ్వవలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి, లీటరుకు ఐదు రూపాయల ప్రోత్సాహకం ను వెంటనే రైతులకు ఖాతాలో వేయాలన్నారు. అనేక రైతు సమస్యల పైన ఈనెల 24న ఆలేరులో జరిగే సదస్సులో చర్చించి కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బండ లక్ష్మి శ్రీశైలం, పెంటమ్మ ,గాంధీ రెడ్డి ,మౌనిక, విజయ ,కరుణాకర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల చట్ట సవరణ సమీక్షించాలి

**ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే పార్థసారథి డిమాండ్**

**రామన్నపేట, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల న్యాయవాద చట్టం 1961 మార్పులు చేస్తూ కొత్త చట్టాన్ని 2025 రూపొందించడం న్యాయవాదుల వృత్తి ప్రమాదకరంలో పడుతుందని అమెండ్మెంట్ బిల్లు ను ఆల్ ఇండియా లాయర్స్ తీవ్ర అభ్యంతరా లు ఉన్నాయని ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే పార్థసారథి విమర్శించారు. మామిడి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి



ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడు ప్రతిపాదించిన సవరణ బిల్లులో బార్ కౌన్సిల్ యొక్క మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, విదేశీ లాయర్స్ ను అనుమతించడం జరిగిందని ఆయన విమర్శించారు.వెంటనే అమెండ్మెంట్ బిల్లును రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని ఆయన కోరారు 2019 తర్వాత బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో ఎన్రోల్ చేసుకున్న అడ్వకేట్ లందరికీ హెల్త్ కార్డులను ఇవ్వాలని ఆయన కోరారు. కోర్టు లో పనిచేస్తున్న ఉన్నత పదవుల్లో ఉన్న జడ్జిలు ఇండ్లలో డబ్బులు సంచులు దొరకడం అవమానకరమని, ఆ విధంగా దొరికిన వారిపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, తడక మోహన్,సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, కోశాధికారి బొడ్డు కిషన్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నేహాల్ యాదసు యాదయ్య, జేల్లా రమేష్, ఎండి ఖయ్యూం, గాదపాక శంకర్, ఆకుల మల్లేశం, పిడుగు ఐలయ్య, జిట్టా భాస్కర్ రెడ్డి, ఎస్ కే హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం

**బొమ్మలరామారం,19 ఏప్రిల్,(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల రికార్డు) చట్టం -2025 పై ఈ నెల 21 ,సోమవారం రోజున ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావులు హాజరు కానున్నారాన్నారు. కావున బొమ్మల రామారం మండలంలోని అన్ని గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొని అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహనను పెంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్ ఐ వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శోభ,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 10/04/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 31,78,739 /-**

**శ్రీ స్వామి వారికి 1640 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 82,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,09,250/- |
| కైంకర్యములు | - | 7,703/- |
| సుప్రభాతం. | - | 9,600/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,70,400/- |
| వ్రతాలు | - | 1,90,400/- |
| వాహన పూజలు | - | 11,200/- |
| VIP దర్శనం | - | 4,80,000/- |
| ప్రచారశాఖ | - | 22,350/- |
| పాతగుట్ట | - | 54,100/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 4,43,500/- |
| యాదఋషి నిలయం | - | 1,14,804/- |
| సువర్ణ పుష్పార్చన | - | 55,116/- |
| శివాలయం | - | 9,300/- |
| శాశ్వత పూజలు. | - | 35,000/- |
| పుష్కరణి | - | 1100/- |
| ప్రసాదవిక్రయం | - | 11,48,240/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 25,790/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 96,286/- |
| ఇతరములు | - | Nill |



www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## బిఆర్ఎస్ రజతోత్సవ వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

**రామన్నపేట,ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో ఈనెల 27న నిర్వహించబోయే వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని సభ వాల్ పోస్టర్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో గోడలకు ఆవిష్కరించడం జరిగింది.ఆరోజు ప్రతి కార్యకర్త గులాబీ చొక్కా వేసుకొని గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసుకొని సభకు బయలుదేరాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ ఉపేందర్ రెడ్డి, నాయకులు వంగాల యాదయ్య, నక్క నరేందర్, బొంత మహాత్మా, నల్ల సైదులు, పోషబోయిన ఆనందు, రేముడాల వెంకన్న, నక్క మల్లయ్య ,కోనేటి యాదయ్య, గట్టు ముత్తయ్య, ఎర్రబోయిన సత్తయ్య ,వంగాల సంపత్, గట్టు శేఖర్ ,మెడబోయిన నరేష్, గట్టు శివ ,వంగాల సాయి ,మల్లయ్య, యూసుఫ్, గోవర్ధన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన గంగదారి శ్రీనివాస్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో



గాయపడి కాలు విరుగగా శనివారం ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి మండల కేంద్రంలోని రేణుకాదేవి ఆసుపత్రిలో బాధితున్ని పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌లో అవగాహన సదస్సు

**రామన్నపేట, ఏప్రిల్ 19 (వార్తావేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట మండల విద్యాధికారి ఎం.జ్యోతి హాజరయ్యారు. ఈ సదస్సులో భవిత సెంటర్ ద్వారా మానసిక, శారీరక వికలాంగులకు కల్పిస్తున్న



సౌకర్యాలు, వసతులు, సదుపాయాలపై తెలిపి, విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులకి ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, సైకలాజికల్‌తో మారి మేధస్సు మెరుగుపడటం కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా న్యాయ సేవా అధికార సంస్థ పనితీరు, విద్యా హక్కు చట్టం, వికలాంగుల హక్కులు, తదితర అంశాలపై వారి తల్లిదండ్రులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భవిత సెంటర్ కో ఆర్డినేటర్ జంగమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## 21వ తేదీ సోమవారం ప్రజావాణి రద్దు

**- ప్రకటించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,(వార్తావేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి అవగాహన సదస్సులు గ్రామాలలో చేపడుతున్నందున ఈ నెల 21వ తేదీన సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని, తెలిపారు

## అగ్నిమాపక నివారణపై అవగాహన సదస్సు

**మోత్కూరు, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** అగ్నిమాపక నివారణపై స్థానిక మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ వద్ద అగ్ని అగ్నిమాపక కేంద్రం అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ యజమాన్యాలకు అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఏ విధంగా జాగ్రత్తగా పడాలనో... మంటలను ఏ విధంగా ఆర్పివేయాలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భీముడు నాయక్, సిబ్బంది సిద్దిక్, మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ యజమాని దంతూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.





## పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి పిలుపు**

**రామన్నపేట, ఏప్రిల్ 19(వార్తా వేదిక సూర్య):** పాల రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో పాల కేంద్రం వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.పెండింగ్ లో ఉన్న 20కోట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక బిల్లు పెండింగ్‌లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించద్దని అన్నారు. సబ్సిడీపై దాణ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు.

పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మెన్ బలగూరి ఉపేందర్, మాజీ చైర్మెన్లు సిలవేరు సత్తయ్య, దాడి మల్లారెడ్డి, బైరెడ్డి మల్లారెడ్డి, ఏళ్ల రుక్మారెడ్డి, దయ్యాల సత్తయ్య,అంబటి మల్లారెడ్డి, బల్గురి వెంకటేశం, బడుగు రమేష్, దయ్యాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్.. విజయవంతం చేయాలి

**బొమ్మలరామారం,ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా చేపట్టిన చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్,



గ్రామ శాఖ అధ్యక్షులు అన్నారం గణేష్ కోరారు. శనివారం మండలంలో ని మర్యాల గ్రామంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణను దేశ పటంలోనే నెంబర్ వన్ స్థాయిలో నిలబెట్టిన నేత కెసిఆరేనన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం నింపాలనే ఆకాంక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన మహనీయుడన్నారు. మన కేసీఆర్. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ కాలేదు, రైతు బంధు డబ్బులు రాలేదు, రైతు చనిపోతే రైతు బీమా డబ్బులు పడడం లేదు, గిట్టుబాటు ధర ఇస్తానని చెప్పి మెలిక పెట్టి సన్నాలకు అని మాట దాటేసిందని విమర్శించారు.

వికలాంగులకు 6000, వృద్ధులకు 4000 రూపాయలు పింఛన్ అమలు కావడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మి, తులం బంగారం ఇస్తానని చెప్పి లక్ష రూపాయలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే విధంగా వరంగల్ సభ నాంది కావాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27న చేపట్టిన చలో వరంగల్ సభకు గ్రామ గ్రామాన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో నాయకులు ప్యారారం రాములు, రామ బ్రహ్మాచారి, సంగి రాజు, ప్యారారం అనిల్, షేక్ కలీం, కీసర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్మూలించాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేశం**

**మోటకొండూరు, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** డ్రగ్స్ గంజాయి, ఆన్ లైన్ బెట్టింగ్ నిర్మూలించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేశం అన్నారు. డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ నిర్మూలించాలని ఆరవ రోజు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర మోటకొండూరు మండల కేంద్రానికి చేరుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయికి బానిసలు కావద్దని జీవితాన్ని మెరుగు పరుచుకొని ఉన్నతంగా జీవించాలని అన్నారు.ఆన్లైన్ బెట్టింగ్ వ్యామోహంతో లక్షల వేల రూపాయల అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుని చనిపోతా ఉన్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అవగాహన సదస్సులు, డ్రగ్స్ గంజాయి సప్లై చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని అన్నారు.డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని అన్నారు. డివైఎఫ్ఐ యువజన సంఘం విద్యార్థి యువత



ఉపాధి అవకాశాలకు పోరాటాలకే పరిమితం కాకుండా చెడు వ్యసనాలపై పోరాటం కూడా చేస్తుందని అన్నారు. డివైఎఫ్ఐ యువ చైతన్య యాత్రకు సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘం సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు సిఐటియు నాయకులు గోసంగి పరమేశ్వర్, సర్వయ్య, వడ్డబోయిన వెంకటేశం సైకిల్ యాత్ర బృందం సభ్యులు బండారు శ్రవణ్, దుబ్బాక జగన్, జోకు మహేష్, సోయెల్, ఇర్లపాక ముత్యాలు, శ్రీమాన్, సాజిత్, నేహాల్, సంపత్, మైసయ్య, కిషన్, భాస్కర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ విలువలకు విఘాతం కల్గిస్తున్న బా.జ.పా. విధానాలను వ్యతిరేకించండి : సి.పి.ఎం

**మోత్కూరు, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగిస్తూ, మతాలమధ్య చిచ్చుపెట్టి, దేశంలో అలజడులకు కారణమైవుతున్న బా.జ.పా. విధానాలను, లౌకిక, ప్రజాస్వామ్యవాదులు,




ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శనివారం నాడు మోత్కూరు సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, పెరిగిన ధరలు, ఆర్థిక ఇబ్బందులు నిరుద్యోగం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లిచేందుకు, సంస్కరణల ముసుగులో లౌకికవాదం సమానత్వంపై దాడిచేస్తూ, మతపరమైన ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి బా.జ.పా.ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.భారతదేశంలో ఉన్మా అన్ని మత సంస్థలకు సమానంత్వం, సమన్యాయాన్ని నిర్ధారించటం ద్వారానే భారతదేశ లౌకిక విలువలను నిలబెట్టనున్నదని అన్నారు. దేశంలో ఏ మతమైన తమ అత్యాత్మిక వ్యవహారాలను తాముసొంతంగా నిర్వహించుకునే హక్కును రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ద్వారా ఇచ్చిందని, కేంద్రంలో ఉన్న బా.జ.పా.ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణతో ముస్లింల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా, ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్థులు కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు, దేశ లౌకిక ప్రజాస్వామ్య, రాజ్యాంగ పునాధుల పరిరక్షణకు, దేశ ప్రజలు కేంద్ర బా.జ.పా.విధానాలను వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, సైదులు, విజయంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంజయ్యకు ఆర్థిక సహాయం



**మోత్కూరు,ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పట్టూరి అంజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో త్రీవంగా గాయపడ్డారు. శనివారం నాడు ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు ఆధ్వర్యంలో ఆలయ కమిటి సభ్యులతో కలిసి అంజయ్య నివాసంలో పరామర్శించారు.

అనంతరం ఆలయ కమిటీ పక్షాన 5000 రూ... అంజయ్య"కు ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, సభ్యులు బయ్యని రాజు, బొల్లెపల్లి సీతయ్య, మర్రి ఆనందం, గుండు శ్రీను నేత, మందుల సురేష్, పాలజు శేఖరా చారి, బండారు వెంకట్ రెడ్డి, చేతరాశి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎల్.ఆర్.ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్**

**మోత్కూరు, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** ఎల్.ఆర్.ఎస్. ఫీజు 25% రాయితీతో చెల్లింపు చేయుటకు ఈనెల 30 వరకు అవకాశం ఉన్నదని ఇట్టి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే.సతీష్ కుమార్ కోరారు. శనివారం నాడు మోత్కూరు పురపాలక సంఘం కార్యాలయంలో వార్డు ఆఫీసర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుదారునికి 25 శాతం తగ్గింపుతో ఈనెల 30 చివరి తేదీ అనే సమాచారాన్ని చేరవేయాలని వార్డు ఆఫీసర్లను ఆదేశించారు అదేవిధంగా ఎల్.ఆర్.ఎస్. చెల్లించడం ద్వారా కలిగే ప్రయోజనాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టి.పి.ఎస్. ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ సభ గోడపత్రికలు విడుదల

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ రంగారెడ్డి జిల్లాలో జరగబోవు తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ (ఏఐటీయూసీ) బహిరంగ సభ జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి బీరకాయల మల్లేష్, మండల అధ్యక్షులు కొల్లూరు మల్లేష్ పిలుపునిచ్చారు



.ఈ మేరకు మోటకొండూరు మండల కేంద్రంలో గోడ పత్రికలు విడుదల చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులను సంఘటిత పరుస్తూ ఉద్యమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.శంషాబాద్ లో జరిగే నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయడం కోసం అధిక సంఖ్యలో కార్మికులు రావాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి నర్సింహా, జివిలికపల్లి గణేష్, బొట్ల జహంగీర్, బోట్ల ఆంజనేయులు బోట్ల పరమేశ పాల్గొన్నారు.

## గోపరాజుపల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ

**వలిగొండ ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):**

మండలం వెలువర్తి సెక్టార్ పరిధిలోనిగోపరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషన పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ బాలమణి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కచ్చితంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ నాలుగు ఏ ఎన్ సి చెకప్‌లు చేయించుకోవాలని, ఐరన్ కాల్షియం టాబ్లెట్లు కచ్చితంగా ఉపయోగించాలని సూచించారు.

ఐరన్ కంటెంట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. బాలామృతం యొక్క ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి కార్యకర్త సలిగంజి మణెమ్మ, చిత్తాపురం అంగన్వాడి కార్యకర్త మంజుల, గ్రామ సెక్రెటరీ నవనీత ,ఏఎన్ఎం వినోద, సుస్మిత, ఆశా నీరజ ,ఆయా దేవేంద్ర, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## బూరుగు నవీన్ గౌడ్‌ను అభినందించిన కేటీఆర్

**వలిగొండ, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ వేడుకలు



విజయవంతం చేయుట కొరకు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పాదాల చెంతకు నిర్వహించిన మహా పాదయాత్రను విజయవంతంగా ముగించినందున శనివారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర కార్యాలయంలో బూరుగు నవీన్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నవీన్ గౌడ్ లాంటి నిజమైన కార్యకర్తలు పార్టీకి ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.






## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంలోనిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా పాఠశాలల్లో అన్ని విధాలా సౌకర్యాలు సమకురుస్తుందన్నారు, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ పై మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత భావి భారత కాబోయే ప్రధాని రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం రాజకీయ కుట్ర వేధింపులకు నిరసనగా ఈడి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమానికి వెళుతుంటే ఎల్ బి స్టేడియం దగ్గరలో నల్లగొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి కార్తీక్ ని, జనరల్ సెక్రటరీ కంచర్ల ఆనంద్ రెడ్డి ని, నల్లగొండ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కెవిఆర్ సతీష్ ని, కనగల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన సతీష్ ని అరెస్ట్ చేసిన పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

## ప్రపంచవ్యాప్తంగా శాంతిని ప్రబోధించిన మహాత్ముడు ఏసుక్రీస్తు

**యావత్ మానవాళికి శాంతి, సౌభాతృత్వం ,దయాగుణం, ప్రేమ తత్వాన్ని ఆచరించడం బోధించడం మహాత్ముడు.**

**గుడ్ ఫ్రైడే సందర్భంగా నల్గొండ పట్టణంలో జీసస్ పరన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.**

**నల్గొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** గుడ్ ఫ్రైడే సంధర్భంగా నల్గొండ పట్టణంలో జీసస్ ఫర్ రన్ కార్యక్రమాన్నితెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా శాంతిని ప్రభోదించిన మహాత్ముడు




యేసు క్రీస్తు అని ఆయన తెలిపారు. యావత్ మానవాళికి శాంతి , సౌభాతృత్వం , దయ గుణం, ప్రేమ తత్వాన్ని ఆచరించడం బోధించిన మహాత్ముడు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైఎస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోహన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు దుబ్బా అశోక్ సుందర్ , మందాడి మధుసూదన్ రెడ్డి , సీనియర్ నేత కంచర్ల గోపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ అభివృద్ధిలో మేము సైతం అంటున్న గ్రామ ప్రజలు

**విద్యార్థుల సంఖ్య పెంచడమే మా లక్ష్యం**

**జడ్పీ హైస్కూల్ జిహెచ్ఎం మునగాల శ్రీనివాసరావు వెల్లడి**

**నాంపల్లి ఏప్రిల్ 19 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** నాంపల్లి మండలం లోని ముష్టిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో గ్రామ ప్రజలమైన మేము తప్పనిసరిగా భాగస్వామ్యం అవుతామని నాంపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మరియు ముష్టిపల్లి గ్రామ పెద్దలు విష్ణుమూర్తి బడిబాట కార్యక్రమంలో మాట్లాడినారు. గత సంవత్సర కాలం నుండి ముష్టి పెల్లి హై స్కూల్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గౌరవ హెచ్ఎం గారిని ఉపాధ్యాయులను అభినందించారు శనివారం బడిబాట కార్యక్రమాన్ని



ముష్టిపల్లి గ్రామంలో జిహెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సమీప గ్రామాల్లో కూడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి జూన్ మాసంలో బడి ప్రారంభంలోని సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, వీరయ్య, దామోదర చారి, విష్ణు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం నిజంగా రైతులకు చుట్టం

**- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కొండూరు జై వీర్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** భూ భారతి చట్టం నిజంగా రైతులకు చుట్టమని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు.

తెలంగాణ భూభారతి చట్టం (భూముల హక్కుల రికార్డు -2025) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా ,పెద్దవూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు ధరణి స్థానంలో భూభారతి వంటి మంచి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, రైతులందరూ భూభారతి చట్టాన్ని పెద్ద మనసుతో స్వీకరించాలని, ఈ చట్టం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ,ధరణిలో ఉన్న సమస్యలన్నీటికి పరిష్కారం భూ భారతి ద్వారా లభిస్తుందన్నారు. అధికారులు భూ భారతి చట్టంపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ధరణి వల్ల రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతిని అమలు చేయడం జరిగిందని, అందులో మొట్టమొదటి మండలం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ అని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు మంచి అవకాశం కలిగిందని, రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడంలో తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూ భారతి లో ప్రతి సంవత్సరం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందని, భూములకు హద్దులను నిర్ణయించేందుకు సర్వేయర్ల ద్వారా జియో కో-ఆర్డినేట్ ఏర్పాటు చేసే వెసులుబాటు చట్టంలో ఉందని, భూ భారతిలో భూములకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్ రికార్డు చేయడం జరుగుతుందని, ఈ ఆన్లైన్ రికార్డర్ శాశ్వతంగా పనికొస్తుంది తెలిపారు.భూములను సర్వే చేసేందుకు గతంలో రైతులు, అధికారులు తహశీల్దార్లు చాలా ఇబ్బందులు పడేవారని,భూ భారతి ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్ పద్ధతిని తీసుకురానున్నదని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులందరూ ఈ చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో మాదిరి భూముల సమస్యల పరిష్కారానికి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, గతంలో ధరణిలో సాంకేతిక సమస్యలు, సర్వర్ డౌన్ సమస్యలు ఉండేవని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ధరణిలో 4000 కు పైగా కోర్రి టేబుల్స్ ఉండేవని ,ఇప్పుడు భూ భారతిలో కేవలం 6 మాడ్యూల్స్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని,ఇప్పటివరకు 2020 అక్టోబర్ వరకు ఉన్న సాదా బైనామాల పై అప్పీలు పద్ధతి ఉండేది కాదని, ఇప్పుడు భూ భారతిలో ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు.అంతేకాక చట్టంపై అన్ని విభాగాలు, నియమ, నిబంధనలను పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ బ్ అమిత్ మాట్లాడుతూ ధరణి ద్వారా ప్రజలకు మేలు చేసే అవకాశం అధికారులకు కూడా ఉండేది కాదని, అలాంటిది భూ భారతి వల్ల రైతులకు మేలు చేసేందుకు వెసులపాటు ఉందని అన్నారు. చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆయన రైతులకు వివరించారు. విభాగాలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కృష్ణారెడ్డి, మాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి ,లింగారెడ్డి తదితరులు భూ భారతి చట్టంపై మాట్లాడారు. పెద్ద ఊర తహసీల్దార్ శ్రీనివాస్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**మే 20 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : ఆల్ ట్రేడ్ యూనియన్స్ సదస్సులో ఒక వక్తల పిలుపు**



**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని మే 20న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపునిచ్చారు శనివారం టీఎన్జీవో భవన్లో ఆల్ ట్రేడ్ యూనియన్ సమ్మె సన్నాహక సదస్సు జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారులకు వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోళ్లను ముందుకు తెచ్చిందని అన్నారు వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని నల్గొండ జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్‌లి లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందని అన్నారు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోట్లు అమల్లోకి చేస్తూ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ చేసి కార్మిక సంఘాలు రద్దు చేసేందుకు బలితెగించిందని విమర్శించారు ఉమ్మడి భేరసాలలో హక్కులను తొలగించి వాటిని బిఎన్ఎస్ చట్టం ద్వారా నాన్ బేలబుల్ కేసులుగా మార్చడం 10 స్థలాల వద్ద గేటు మీటింగులు కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటిని తుంగలో తొక్కుతున్నారని అన్నారు చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోళ్లను రూపొందించారని అన్నారు కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడు ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు అందుకే ఈ నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బొంగురాల నరసింహా,లు అ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నరసింహారెడ్డి కే సైదిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, ఆర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్త కుమార్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి సన్న బియ్యం ,త్రాగు నీటి సరఫరా, ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని అన్నారు. వానాకాలం పంట ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే యాసంగి సీజన్ లో అదనంగా 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని,ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాల ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని,ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా ఉన్నప్పుడు మాత్రమే రైతులు ప్రైవేట్‌గా ధాన్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు.

సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతున్నదని, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభాకు ఆహార భద్రత సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా అందించే త్రాగు నీటి సరఫరాలో ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాగు నీటి సరఫరా లో సమస్య లేకుండా వచ్చే 45 రోజుల పాటు ఇరిగేషన్,మిషన్ భగీరథ అధికారులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.త్రాగు నీటి సరఫరా నిర్వహణ కు నియోజకవర్గానికి కోటి రూ.లు మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మండల కేంద్రాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుముల (హాలియ) తహసీల్దార్ కార్యాలయం నుండి హాజరుకాగా, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జ్ అధికారి హరీష్ హాజరయ్యారు.

# 28న నల్గొండలో పూలే అంబేద్కర్ జన జాతర సభజయప్రదం చేయాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 28 న సాయంత్రం 4గంటలకు నల్గొండ లోని పెద్ద గడియారం సెంటర్ లో జరుగు పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, చోళ్ళేటి ప్రభాకర్, దుడుకు లక్ష్మినారాయణ, బర్రె సుదర్శన్, కత్తుల షణ్ముఖ పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం సెంటర్ లో కెవిపిఎస్ మరియు సామాజిక ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు పాల్గొని పూలె అంబేద్కర్ జన జాతర సభ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు. నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నా యన్నారు. ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులో ముంచుతుందనివారు విమర్శించారు. దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఎలా మెరుగుపడుతుందన్నారు.



దేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు. జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు. ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు.

28న సాయంత్రం 4 గంటలకు పెద్ద గడియారం సెంటర్ లో జరిగే జన జాతరలో " ప్రొఫెసర్ చింతకింది కాశీం ,మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి ,బహుజన యుద్దానౌక

ఏపూరి సోమన్న , కెవిపిఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు గారు

తెలుగు అధ్యాపకురాలు అనిత గారు" మరియు సామజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కళాకారులచే అట పాట మాట కార్యక్రమాలు, డప్పు లు కోలాటం ఇతర సంస్కృత కార్యక్రమం లు వుంటాయని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పుర ప్రముఖులు కవులు కళాకారులూ మేధావులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ల

ఈ పోస్టర్ కరపత్రల ఆవిష్కరణ లో. బకరం శ్రీనివాస్, పందులసైదులు, కత్తుల జగన్,వడ్డే బోయిన సైదులు, గాదె లింగస్వామి, రాయల సీతారాములు, ఐతాగొని జనార్దన్ గౌడ్,కర్నాటి యాదగిరి, పాలడుగు ప్రభావతి కొండా అనురాధ,నాగులజ్యోతిభూతం అరుణ మంజుల స్వేరో పాండుపుట్ల వెంకన్న పెరిక అంజయ్య, దండంపల్లి సత్తయ్య అవుతా రవీందర్ కందుల అశోక్ మన్నెం శ్రీను సుంకిశాల వెంకన్నపాలడుగు అంజిబాబు కాటేపక శంకర్ కత్యేలా మహేశ్వర్ కత్తుల సన్నీ ఇరిగి ప్రసాద్ బొజ్జ దేవయ్య,బొజ్జ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, లకు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, సేవాదళ్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగు రమేష్ గౌడ్, మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన పదవులు చేపట్టడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## తడిసిన ధాన్యమును కొనుగోలు చేయాలి

### తడిసిన ధాన్యంను పరిశీలించిన మార్కెట్ చైర్మన్, తహసిల్దార్‌లు

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అనుకోకుండా వచ్చిన వర్షం వల్ల తడిసిన ధాన్యం రాశులను శనివారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల తహశీల్దార్ హరికృష్ణ లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ తడిసిన ధాన్యం



ను కూడా కొనుగోలు చేసే విధంగా అధికారులతో మాట్లాడతామని తెలిపారు. రానున్న మూడు రోజులు కూడా వర్షాలు వచ్చే సూచన ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం రాశులపై తార్పాలిన్ కవర్లు కప్పుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ కుటుంబానికి రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం అతని కుటుంబాన్ని రాజీవ్ స్మారక ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి



సహకారంతో మృతుని కుటుంబానికి రూ 40 వేలు ఫౌండేషన్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, ప్రచార కార్యదర్శి నల్ల నరసింహ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షంలో తడవకుండా ధాన్యం రాశులపై టార్పాలిన్‌లు కప్పుకోవాలి

### - సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను శనివారం సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు



తమ ధాన్యాన్ని అరబెట్టుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తున్నందున తమ ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రంలోకి లారీలు రావడానికి మట్టి పోయించవలసినదిగా సంఘ అధ్యక్షున్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కోరగా వెంటనే స్పందించి మట్టిని పోయించాలని కార్యదర్శికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై.రమేష్, ఇంచార్జ్ అనిల్, రైతులు పాల్గొన్నారు.





## స్నేహ మధురిమను పంచుదాం : ప్రముఖ సాహితీవేత్త శ్రీరాములు

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ కే సరోజనమ్మ అధ్యక్షతన ఒత్తిడి, వైఫల్యాలను, జీవిత సవాళ్లను ఎదుర్కొనేల విద్యార్థినిలను సిద్ధపరచడం కొరకు "చెలిమి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు పాల్గొని ప్రసంగించారు. చెలిమి అంటే స్నేహమని, స్నేహమాధుర్యాన్ని తోటి విద్యార్థులకు పంచడం ద్వారా మానసిక ప్రశాంతతను కలిగించవచ్చునని అన్నారు. విద్యార్థినిలు అవరోధాలు కలిగినప్పుడు ధైర్యంతో ఎదుర్కోవాలని, ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా జీవించాలని, ప్రతిరోజును, ప్రతిక్షణం ను గొప్పగా ఉపయోగపడే విధంగా చదవడం అలవాటు చేసుకోవాల న్నారు. మనసులో విరుద్ధ ఆలోచనలు చేరకుండా ప్రతినిత్యం యోగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమ విశిష్ట అతిథిగా విచ్చేసిన పాలకుర్తి శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి గౌడ్ మాట్లాడుతూ గురువుల యెడల పూజ్య భావము, సమయపాలన, క్రమశిక్షణను అలవర్చుకొని ఈ దశలోని ఒక లక్ష్యం ను ఏర్పాటు చేసుకొని, లక్ష్యసాధనకై కృషి చేయాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు.ప్రిన్సిపాల్ సరోజనమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు గురికాకుండా వినయ, విజ్ఞానాలను, వినమ్రతను పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం స్వాతి, బి స్వాతి, ఆర్ నాగలక్ష్మి, ఉషారాణి, పద్మజ పాల్గొన్నారు.



## టార్పాలిన్ కవర్స్ ఇప్పించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా 1,000 టార్పాలిన్ కవర్స్ ఇప్పించాలని కోరుతూ శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డికి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రైతులు తాము పండించిన ధాన్యమును వర్షం వచ్చినపుడు తడవ కుండా కప్పుకోవడానికి టార్పాలిన్ కవర్స్ అవసరం ఉన్నందున వెంటనే ఒక వెయ్యి తార్పాలిన్ కవర్స్, అవసరమైన గోనెసంచులను వ్యవసాయ మార్కెట్ కమిటీ కి ఇప్పించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

అనుకోకుండా వచ్చిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడ కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలనీ అడిషనల్ కలెక్టర్ విరారెడ్డికి అందజేసిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,

డైరెక్టర్ ఎండీ గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్ కాసార్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవసేవ..

### కొసనం రామ్ రెడ్డి. అధ్యక్షులు లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ గౌరవ సభ్యులు. కంటి ఆసుపత్రి ట్రెజర్. లైన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్.



గోశిక కరుణాకర్. సుమతి దంపతుల పెండ్లి రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కొందూరు రోడ్ చౌరస్తా వద్ద. ఉచిత బిపి షుగర్ పరీక్షలు. మరియు రోజు వారి కూలీలకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి కొసనం రామ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని. మానవసేవయే మాధవసేవ అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మదిన. మరియు వివాహ మహోత్సవాలు నిర్వ హించుకునే సందర్భాలలో ఇలాంటి సేవ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరు సమాజ సేవకులుగా గుర్తింపబడతారని అన్నారు.... ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి. కార్యదర్శి. తిరందాసు జగన్నాథ్. కోశాధికారి ఎండి అత్తర్ పాషా. సభ్యులు. కటకం ప్రశాంత్ వేముల నరసింహ. సిలివేరు మంగయ్య. దాచేపల్లి శ్రీనివాస్. కాసుల వెంకటేశం. అయ్యాడపు ప్రతాపరెడ్డి. సురోజు సత్యనారాయణ. చక్రి తదితరులు పాల్గొనడం జరిగింది.



## మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన పల్లపు నర్సమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాగా మృతురాలి కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎరుకల కుమార స్వామి గౌడ్ ఫౌండేషన్ చైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరుప్పల బాలయ్య,ధ్యాన బోయిన బొందయ్య,మాజీ ఉప సర్పంచ్ ధ్యానబోయిన మల్లేశం,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధ్యాన బోయిన నవీన్, పోతరాజు నర్సింలు,పల్లపు నగేష్,పల్లపు స్వామి,పల్లపు కిష్టయ్య, రుక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డిని కలిసిన మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి విరారెడ్డిని శనివారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్



ఆకుల ఇంద్రసేనారెడ్డి తదితర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఎండీ గౌస్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి, మొగుదాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై పాఠశాలలో అవగాహన

**చౌటుప్పల్,ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
అగ్ని ప్రమాదాల పట్ల ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చౌటుప్పల్ అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్ మెన్ ఆర్ అనిల్ కుమార్ తెలిపారు.




అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ అగ్రి ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటి నివారణ తదితర విషయాలపై పాఠశాల అధ్యాపకులకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది డి నరేష్, టి ప్రసాద్, ఎం నరేష్, ఎన్ భాగ్యానాయక్, కే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాలలో స్వదినియోగం చేసుకోవాలి

### - మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి

**తుర్కపల్లి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో



ఎంపీడీఓ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఐకేపీ అధికారులు ,గ్రామ శాఖ అధ్యక్షులు శివరాలు, యువ నాయకులు రామ్ మోహన్ రెడ్డి సంఘ బంధం అధ్యక్షురాలు, వీవోఏ , పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ , కాంగ్రెస్ నాయకులు నర్సింహా రెడ్డి, రైతులు, వివిధ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం


**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామంలో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.25.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు, స్కూల్ ప్రహరి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**



యావత్ తెలుగు ప్రజలలో నాలుగు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి తెలుగు ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రపంచంలోనే గుర్తించిన నాయకుడు భారతదేశంలో టాప్ 5లో నిలిచిన ఏకైక తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ మాన్యులు నారా చంద్రబాబునాయుడు గారు 75 వసంతాలు పూర్తి చేసుకుని 76 వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ ఆయన జన్మదిన వేడుకలను నేడు 20 ఏప్రిల్ 2025న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు బెస్త పిలుపునిచ్చారు

# పంపరి సత్యనారాయణ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూస



బాలకిషన్ మామ పంపరి సత్యనారాయణ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చినారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి..**

**నాంపల్లి ఏప్రిల్ 19 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
నాంపల్లి మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బందిగా కలవకుండా చూడాలి అని లిసిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు ఆయన మాట్లాడుతూ శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి మండలం లో మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఇప్పటివరకు సుమారు 70 నుండి 80



మంది రైతులు రాశులు పోసుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు గోనెసంచులు ఇచ్చి సంచుల్లో తేడా లేకుండా కొత్త సంచులు ఇవ్వాలని రైతుల కోరుతున్నారని అన్నారు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తేమశాతం చూడకుండా కొనుగోలు చేయాలని అన్నారు రైతులకు మద్దతు ధర ఇవ్వాలని అన్నారు అంతే కాకుండా సన్న వడ్ల కే కాకుండా దొడ్డు రకం వడ్ల కుడా 500 రూపాయలు బోనాసిస్తు ఇవ్వాలి అని. గతంలో బోనస్ జామకాని రైతులకు బోనసివ్వాలని
కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం అకాల వర్షం కారణంగా తడిసిన రంగు మారిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.
అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వరి ధాన్యాన్ని వేగవంతం చేయాలని ఆయన అన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకి 30,000 చొప్పున ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండలు ఎక్కువ ఉన్న కారణంగా అక్కడికి వచ్చిన రైతులకి కార్మికులకి నీళ్లు మజ్జిగ ప్యాకెట్లు తింటూ మెడికల్ సౌకర్యం ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి, సి ఓ నితీష్ చంద్ర, బిరుదోజు యాదమ్మ, శేఖర్ రెడ్డి, రైతులు మద్రి యాదయ్య బుంగ రమేష్, నెంబర్ రాములు, సత్తయ్య, నాగేష్,రవి, పర్వతాలు, సైదులు.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.





# బ్యాంక్ ఆఫ్ బరోడా ఉమ్మడి నల్లగొండ జిల్లా అప్రైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కూరళ. విజయ్ కుమార్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** ఆల్ బ్యాంక్స్ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఉమ్మడి నల్గొండ జిల్లా అప్రైజర్స్ అసోసియేషన్ ఎన్నికలు కీతవారిగూడెం శ్రీ సాయి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించుకోవడం జరిగింది .దీనికిగాను ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యాంక్ ఆఫ్ బరోడా అప్రైజర్స్ పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికల నిర్వహించుకున్నారు. ముఖ్యం సలహాదారుడిగా సొల్లేటి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది .ప్రెసిడెంట్ గా కూరెళ్ళ విజయ్ కుమార్, సెక్రెటరీ దాసోజు నరసింహా చారి, ఉపాధ్యక్షులు ముత్తినేని కిరణ్, పాలవరపు శ్రీనివాస్, కోశాధికారిగా తాడూరి వేణు, సహాయ కార్యదర్శిలు జిల్లెపల్లి సురేందర్, ఉరిమిల్ల నరేష్,కార్యవర్గ సభ్యులుగ బి సతీష్ విశ్వనాధుల మహేష్, కే సారపు సతీష్ కుమార్, తుడిమిళ్ళ యశ్వంత్, బి చంద్రశేఖర్, కే రమేష్, ఎస్ సందీప్, బి విజయ చారి, పి శ్రీనివాసరావు ఎన్నుకోవడం జరిగింది.

ఎన్నిక కాబడిన ప్రతి ఒక్కరు తమకు అప్ప జెప్పిన విధి విధానాలను పాటిస్తూ అసోసియేషన్ తరపున తమ తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, బ్యాంకుకు, కస్టమర్లకు పూర్తి సహాయ సహకారాల అందిస్తూ ఎవరికి ఏ ఇబ్బందులు రాకుండా కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఎన్నిక కాబడిన వారికి రాష్ట్ర ఆల్ బ్యాంక్స్ యూనియన్ కార్యవర్గం అభినందనలు తెలియ జేశారు.

# నల్లగొండలో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని ఈస్టర్ పండుగ సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు




చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి రన్ పర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్జి కళాశాల నుండి ప్రారంభమై హైదరాబాద్ రోడ్డు, చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ మీదుగా శివాజీ నగర్ సెంటర్, రామగిరి నుంచి ఎన్జి చేరుకోవడం జరిగింది.

ఈ ర్యాలీలో వివిధ చర్చిల క్రైస్తవులు పాల్గొని క్రీస్తు పాటలు పాడుతూ క్రీస్తు యొక్క ప్రేమను చాటి చెబుతూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ కత్తి డేవిడ్ రాజు ,చీఫ్ అడ్వైజర్ దాసరి ప్రీతి ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రభువైన ఏసుక్రీస్తు సిలువ త్యాగాన్ని గుర్తు చేస్తూ క్రైస్తవ సమాజాన్ని ఐక్యత చేయాలనే ఉద్దేశంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో 150 చర్చిల నుండి దాదాపు 3500 మంది పాల్గొని క్రీస్తు యొక్క ప్రేమను చాటి చెప్పారని వారు అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభు చూపిన మార్గంలో పయనించి ఏసుక్రీస్తు కృపకు పాత్రులు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన పాస్టర్లకు,పోలీస్ సిబ్బందికి, క్రైస్తవ సంఘాలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ , పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు యెషయా, కోశాధికారి పాస్టర్ రవి కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.కె జాన్ బాబు , పి ఆర్ డేవిడ్, పాస్టర్లు,వెంకటయ్య. జాన్. ప్రభావతి, పాస్టర్ ప్రవీణ్ కుమార్, మధుసూదన్, పాస్టర్ విజయ్ కుమార్, బందెల డానియల్, ఎలీషా, సింగం శ్రీహరి, పుల్ల రాజ్ కుమార్, ఆర్ ఫిలిప్ రాజు, పేర్ల సాంసంగ్ జక్కయ్య , సిహెచ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీ భవనంపై నుండి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** చిలుకూరు మండలం రామా పురం గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థిని కృష్ణవేణి, శనివారం తెల్లవారుజామున కాలేజీ భవనం పై నుండి దూకి ఆత్మహత్య పాల్పడింది. వివరాల్లోకి వెళితే, మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పరిధిలోని పగడపల్లికి చెందిన బీటెక్ విద్యార్థిని కృష్ణవేణి, చిలుకూరు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుంది, ఉగాది పండుగకు ఇంటికి వెళ్లి తిరిగి శుక్రవారం సాయంత్రం తల్లితోపాటు తల్లిని తీసుకొని కళాశాలకు వచ్చింది, తల్లితో పాటే కలిసి రాత్రి హాస్టల్లోనే గడిపింది, తెల్లవారుజామున తల్లి రూమ్‌లో ఉండగానే కళాశాల భవనం పైకి వెళ్లి అక్కడినుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నది, కాలేజీ యాజమాన్యం పోలీసులకు



సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం...

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా దేవరకొండ సబ్ డివిజన్ చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా పోలీస్






శాఖ వారి ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ వైద్య బృందం మరియు జె.జె.యం హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ,తో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించినారు. ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జరనరల్ ఫిజిషియన్,జనరల్ సర్జరీ, గైనకా లజిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్,ఆర్థోపెడిక్, డెంటల్, దయాబెటిస్, ఈసీజీ స్కానింగ్,లాంటి ప్రత్యేక 15 మంది డాక్టర్ల బృందం చేత పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది వివిధ రకాల సమస్యలతో రాగ వీరందరికీ పరీక్షలు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై దాదాపు 60 వేల రూపాయల మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల గిరిజన ప్రజలకు సరైనా హాస్పిటల్స్ అందుబాటులో లేక అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నారని ఉద్దేశంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలని పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మౌనిక ఐపిఎస్, డిండి సి.ఐ సురేష్, చందంపేట ఎస్సై సతీష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రేపటి నుండి ఉచిత ఆంగ్ల శిక్షణ శిబిరం

**ఆసక్తిగలవారు ఇప్పుడే రిజిస్ట్రేషన్ చేసుకొండి..**



**వార్తా వేదిక సూర్య ఏప్రిల్ 19 కళ్యాణదుర్గం:** కళ్యాణదుర్గం ఇంగ్లీష్ లిటరరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత ఆంగ్లభావ వ్యక్తీకరణ నైపుణ్యాల శిక్షణ శిబిరము ఈ సంవత్సరం కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణమునందు రేపటి నుండి అనగా 20-04-2025 వ తేదీ నుండి ఒక నెల రోజుల పాటు రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రోజు నాలుగు గంటల పాటు తరగతులు నిర్వహించబడును. నైన్త్ క్లాస్ ఆ పైన తరగతులు చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ప్రవేశం. ఏ విధమైన ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. రెండు లాంగ్ సైజ్ నోట్ బుక్స్, నీళ్ల బాటిల్తో రావలెను. క్రమం తప్పక మొత్తం తరగతులకు హాజరై ఇచ్చిన వర్క్, ఎక్సర్సైజులు పూర్తి చేసిన విద్యార్థులకు శిక్షణ ధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వబడును. మరిన్ని వివరములకు 9849086826, 6281883733, 9441950872, 9985656726 సంప్రదించవచ్చును.

# అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):**
శుక్రవారం రోజున కురిసిన అకాల వర్షం కారణంగా గుండ్రాంపల్లి గ్రామంలో నిమ్మ తోట, వరి పండించిన రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ



(మార్క్సిస్టు) CPI (M) పార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే గ్రామములో నష్టపోయిన రైతాంగాన్ని పంటలను, తోటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వర్షం కారణంగా గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జవాజి లింగస్వామి యొక్క నిమ్మ తోటను అఖిలపక్షం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్. గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నరసింహ. మాజీ ఎంపీటీసీ కొయ్యగూర నరసింహ. బిజెపి నాయకులు బుసు నరసింహ నష్టపోయిన తోటను పరిశీలించి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

# ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన ఉద్యానవన పూల పంపిణీ

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** రైతులకు 40-50 శాతం రాయితీతో ఉద్యానవన యాంత్రీకరణ కింద తైవాన్ స్ప్రేయర్లు,మినీ ట్రాక్టర్లు,ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు,మ్యాంగో ఫ్రూట్ కవర్స్ లను ప్రభుత్వం పంపిణీ చేయనుందని కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాల ఉద్యానవన శాఖాధికారిణి గౌసియాంబి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025-2026వ ఆర్థిక సంవత్సరంలో కొత్తపంటల పెంపకం లో భాగంగా అరటి,బొప్పాయి, చీనీ, దానిమ్మ,నేరేడు,డ్రాగన్ ఫ్రూట్స్,హైబ్రిడ్ బంతిపూలు, చామంతి,కనకాంబరం తదితర ఉద్యాన వన పంటలను ఈపంట నమోదు చేయించుకున్న



రైతులు మాత్రమే ఈ స్కీం నకు అర్హులని ఆమె అన్నారు.ఆసక్తి కల్గిన రైతులు ఏప్రిల్ 27లోగా రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.ఈ సదవకాశాన్ని కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాలకు చెందిన ఉద్యానవన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు..మరిన్నీ వివరాలకోసం 7995086994 అనే నంబర్ కు పోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆమె చెప్పారు

# "మాచన" మానవత్వం

**అనాథకు పౌర సరఫరాల శాఖ డిటి ఆపన్న హస్తం**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):**
పుట్టుకతో మానసిక వికలాంగుడైన ఓ అనాథ బాలుడి పట్ల అసాధారణ కారుణ్యం చూపారు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్. వివరాల్లోకి వెళ్తే..నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అంబారీ పేట కు చెందిన ఓ కుటుంబం శనివారం నాడు నల్గొండ కలెక్టరేట్ కు ఓ పని నిమిత్తం వచ్చారు.విధి నిర్వహణ లో ఉన్న పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ వారిని వారితో పాటు ఉన్న ఓ పసి వాణ్ణి గమనించారు.వారికి



అల్పాహారం కోసం ఆహ్వానించగా..బాలుడు(సృజన్) నడవడలేదని,పుట్టుక తో నే మానసిక వికలాంగుడని బాలుడి చిన్నాన్న నరేశ్ తెలిపారు.దీంతో ఆ బాలుడి స్థితి కి చలించిన "మాచన" సృజన్ కు పూర్తి స్థాయి చికిత్స ఉచితం గా అందజేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లో ఉన్న న్యూ లైఫ్ హెూమియో కేర్ వైద్యులు డాక్టర్ గద్దె సుభాష్ చందర్ తో మాట్లాడారు.బాలుడి దీన స్థితి గురించి వివరించారు. సృజన్ కు పూర్తి ఉచిత చికిత్స అందించాలన్న తన సంకల్పాన్ని తెలియజేశారు. రఘునందన్ నిర్ణయాన్ని సుభాష్ చందర్ స్వాగతించారు. మాచన రఘునందన్ మానవత్వం పట్ల సృజన్ నాయనమ్మ హర్షం వ్యక్తం చేశారు.సామాజిక బాధ్యత గా తను ఈ నిర్ణయం తీసుకున్నట్టు రఘునందన్ వివరించారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com